క్లుప్తంగా

పనులపై దృష్టిసారించాలి

నవాబుపేట: మండలంలో పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో భాగంగా మొదట శానిటేషన్, విద్యుత్ పనులపై దృష్టిసారించాలని.. త్వరగా పూర్తిచేయించాలని మండల విద్యాశాఖ అధికారి రాజునాయక్ సూచించారు. బుధవారం ఆయన ఆయా పాఠశాలల కమిటీలు, హెచ్ఎంలో సంప్రదించి చిన్ని చిన్న పనులు వేగంగా పూర్తి చేయాలని ఆయన వివరించారు. పనులు పూర్తి కాగానే పనులకు సంబంధించిన బిల్లులు వెంటనే వచ్చే అవకాశం ఉందని ఆయన వివరించారు. కాబట్టి ఆయ పాఠశాలల హెచ్ఎంలు దీనిపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. కాగా అన్ని పాఠశాలల్లో మరో రెండురోజుల్లో పనులు ప్రారంభించేలా చర్యలు చర్యలు తీసుకోవాలని సూచించారు.

యూనిఫాం కుట్టు కేంద్రం తనిఖీ



మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: స్థానిక పద్మావతీకాలనీలోని స్కూల్ యూనిఫాం కుట్టు కేంద్రాన్ని బుధవారం మున్సిపల్ కమిషనర్ డి.మహేశ్వర్‌రెడ్డి పరిశీలించారు. అనంతరం గోల్‌మసీదు ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలలో చేపడుతున్న అభివృద్ధి పనులను తనిఖీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో మెప్మా డీఎంసీ శివకుమార్‌గౌడ్, సీఓ యాదయ్య, ఏఈ వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలకు నిధులు మంజూరు

గండేడ్: పాఠశాలల అత్యవసర పనుల నిమిత్తం నిధులు మంజూరు అయినట్లు ఎంపీడీఓ దేవన్న తెలిపారు. గండేడ్, మహమ్మదాబాద్ మండలాల పరిధిలోని 49 గ్రామపంచాయతీలు ఉండగా 43 ప్రాథమిక , ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలలకు రూ. 45.43 లక్షలు మంజూరయ్యాయి. గండేడ్ మండలంలో 17 పాఠశాలలకు మహమ్మదాబాద్‌లో 25 పాఠశాలలకు 25 శాతం చొప్పున నిధులు వచ్చాయని ఆయన తెలిపారు. గండేడ్ మండల పరిధిలోని కప్లాపూర్ పాఠశాలకు రూ. 58,750, లింగాయిపల్లికి రూ. 1,08,750, జిన్నారంనకు రూ. 48,750, చెల్మిల్లకు రూ. 48,750, సాలార్‌నగర్‌కు రూ. 62,500, చిన్నవార్వాల్‌కు రూ. 1,90,000, జిన్నారం తండాకు రూ. 52,500, జంగంరెడ్డిపల్లికి రూ. 43,750, అంచన్‌పల్లికి రూ. 66,250, చెన్నాయిపల్లికి రూ. 98,750 మంజూరయ్యాయన్నారు. అదేవిధంగా రెడ్డిపల్లి పాఠశాలకు రూ. 72,500, తువ్వగడ్డ తండాకు రూ. 42,500, పగిడ్యాల్ డీఎన్‌టీ పాఠశాలకు రూ. 55,000, పగిడ్యాల్ ప్రాథమికోన్నత పాఠశాలకు రూ. 4,06,250, మన్సూర్‌పల్లికి రూ. 42,500, మన్సూర్‌పల్లి తండాకు రూ. 1,77,500, ఆశిరెడ్డిపల్లికి రూ. 42,500 మంజూరయ్యాయి. మహమ్మదాబాద్ పరిధిలోని జగ్గంపల్లి పాఠశాలకు రూ. 96,250, బోయగుడిసెలకు రూ. 57,500, కుచ్చమీదితండాకు రూ. 1,05,000, చౌదర్‌పల్లికి రూ. 1,33,000, మంగంపేట్‌కు రూ. 1,61,250, మంగంపేట్ తండాకు రూ. 1,26,250, కనికెలకుంట తండాకు రూ. 42,500, ముందలితండాకు రూ. 98,750, ఎనికితండాకు రూ. 1,55,000 కేటాయించారు. అదేవిధంగా జూలపల్లి ఉన్నత పాఠశాలకు రూ.3,06,750, అన్నారెడ్డిపల్లికి రూ.1,37,500, లింగాయపల్లి తండాకు రూ. 98,750, కొలింపల్లికి రూ. 81,250, ధర్మాపూర్‌కు రూ. 1,05,000, కంచన్‌పల్లికి రూ. 1,05,000, బొమ్మికుంట తండాకు రూ. 98,750, మహమ్మదాబాద్ ఉర్దూమీడియం పాఠశాలకు రూ. 1,26,750, బొమ్మికుంట ఎన్కితండాకు రూ. 48,750, షేక్‌పల్లికి రూ. 1,26,750, వెంకట్‌రెడ్డిపల్లికి రూ. 1,11,250, సంగాయిపల్లికి రూ.1,05,000, సంగాయపల్లి తండాకు రూ.1,55,000, బాపనికుంట తండాకు రూ. 1,55,000, ఆముదాల గడ్డ తండాకు రూ. 42,500 మంజూరైట్లు ఎంపీడీఓ వివరించారు.

సబ్సిడీపై జీలుగ విత్తనాలు

దేవరకద్ర: మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం వద్ద 65 శాతం సబ్సిడీపై జీలుగ విత్తనాలు అమ్మకానికి సిద్ధంగా ఉన్నాయని వ్యవసాయ అధికారి రాజేందర్ అగర్వాల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దేవరకద్రకు 120 బస్తాల జీలుగ విత్తనాలు వచ్చాయని అవసరం ఉన్న రైతులు పట్టాదార్ పాస్ పుస్తకం, ఆధార్ కార్డు కాపీలను దేవరకద్ర రైతు వేదిక వద్ద అందజేసి పర్మిట్ తీసుకోవాలని కోరారు. పర్మిట్ తీసుకున్న రైతులు సహకార సంఘం కార్యాలయం వద్ద 30 కేజీల బస్తా ధర రూ. 1,116 చెల్లించి పొందవచ్చని తెలిపారు.

ఉపాధి పనుల్లో వేగం పెంచాలి

నవాబుపేట: మరో 15 రోజుల్లో వర్షాకాలం ప్రారంభం కాబోతున్న తరుణంలో ఉపాధి పనులు పూర్తి చేసేలా చూడాలని ఈజీఎస్ ఏపీఓ జ్యోతీ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన ఉపాధి సిబ్బంది సమీక్షలో ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ఉపాధి పనులు ఎండలకు కాస్తా నెమ్మదిగా సాగిన తరుణంలో తాజాగా ఉన్న పరిస్థితుల ప్రకారం వేగం పెంచాలని ఆమె సూచించారు. ఇప్పటికే రైతుల పొలాల్లో పనులు పూర్తి చేసినా.. భూగర్భ జలాలు పెంపొందించేందుకు చేపట్టిన కొన్ని పనులు కొనసాగుతున్నాయని వాటిని వెంటనే పూర్తి చేయాలని ఆమె వివరించారు.

వానొస్తే అరిగోసే



లింగంపల్లి కొనుగోలు కేంద్రం చెంత ధాన్యం నిల్వలు

- ఎక్కడికక్కడే ధాన్యం
- కొనుగోలు కేంద్రాల చెంత వేల కొద్ది ధాన్యం బస్తాలు

నవాబుపేట: మిల్లర్లు ధాన్యం దిగుమతికి మొరాయిస్తుండటంతో మండలపరిధిలో కొనుగోలు కేంద్రాల చెంత ధాన్యం ఎక్కడిక్కడే నిలిచిపోయింది. వేలాది బస్తాల ధాన్యం ఎగుమతికి కోసం ఎదురు చూస్తోంది. అసలే ఆకాల వర్షాలు ఆగం చేస్తుండడం, ఈ క్రమంలో ఆరుబయటే ధాన్యం నిల్వలు ఉండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ధాన్యం తడిస్తే తమ పరిస్థితి ఏమిటంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాధారణంగా అయితే ధాన్యం విక్రయించిన అనంతరం వాటిని మిల్లర్లకు లారీల్లో పంపించాలి. కానీ మిల్లర్లు ధాన్యం కోతల విషయంలో పేచీలు పెట్టడం వంటివి అడ్డంకిగా మారుతున్నాయి. దీంతో లారీల లోడ్‌లు కేంద్రాల చెంతనే నిలిచాయి. మండలంలో 13 కొనుగోలు కేంద్రాలో మొదట్లో ధాన్యం లారీలు వెళ్లాయి. కానీ గతవారం రోజులుగా మాత్రం ధాన్యం బస్తాలు కొనుగోలు కేంద్రాల్లోనే ఉంటున్నాయి. లింగంపల్లిలో 4 వేల బస్తాలకు పైగా ధాన్యం రైతుల చెంత కొని లారీలలో లోడ్ చేసేందుకు సిద్ధంగా ఉన్నాయి. అలాగే లోకిరేవు, కారుకొండ, కాకర్లపహాడ్లో 3 వేలు, కొండాపూర్, ఇప్పటూర్, కొల్లూర్‌లో 3 వేల బస్తాల ధాన్యం సిద్ధంగా ఉంది. దీంతో పాటు మార్కెట్ యార్డులో సైతం ధాన్యం ఉంది. దీంతో దాదాపుగా మండలంలో మొత్తం 30 వేలకు పైగానే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఆరుబయట ఉన్నాయి. ఈ సమయంలో వర్షం వస్తే పరిస్థితి ఏంటన్నది రైతులను ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో అధికారులు త్వరితగతిన ధాన్యం మిల్లర్లకు చేరేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

తడిస్తే చాలా నష్టం

కష్టపడి పండించిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఆరుబయట ఉంది. ఈ క్రమం వర్షం వచ్చి ధాన్యం కాస్తా తడిసిపోతే తీవ్రంగా నష్టం కలగడం ఖాయం. మిల్లర్లు ధాన్యంలో కోతలు విధించి రైతుకు తక్కువగా డబ్బులు వేస్తారు. వీలైనంత తొందరగా లారీలలో తరలిస్తే రైతులకు న్యాయం జరుగుతుంది. వారం రోజులుగా ధాన్యం ఆరుబయటే ఉంది. బిక్కు బిక్కు మంటూ కాలం గడుపుతున్నాం.

– రాములు, లింగంపల్లి

త్వరలో కొంటాం

ప్రభుత్వం నిర్ణయం మేరకు కొనుగోలుకు సంబంధించి త్వరలో ఉత్తర్వులు వస్తాయి. వచ్చిన వెంటనే రైతుల తడిసిన ధాన్యం సైతం కొంటాం. రైతులు అధైర్యపడాల్సిన అవసరం లేదు. పైగా వర్షభావపరిస్థితి చూసి కోతలు కోసి కొనుగోలు కేంద్రానికి తీసుకు వస్తే నష్టం కలుగకుండా ఉండే అవకాశం ఉంటుంది.

– కృష్ణకిషోర్, మండల వ్యవసాయ అధికారి

ఇసుక అక్రమంగా తరలిస్తే చర్యలు

సాక్షి ఎఫెక్ట్..

మహమ్మదాబాద్: ఇసుక అక్రమ రవాణా నేపథ్యంలో బుధవారం మండల పరిధిలోని వెంకట్‌రెడ్డిపల్లి, ధర్మాపూర్, అన్నారెడ్డిపల్లి ప్రాంత శివారుల్లో ఆర్ఐ యాదయ్య ఇసుక డంప్‌లను పరిశీలించారు. బుధవారం సాక్షిలో ప్రచురితమైన జోరుగా ఇసుక దందా కథనానికి స్పందించిన అధికారులు ఇసుకఫిల్టర్‌లను ధ్వంసం చేయించారు. ఇసుక అక్రమంగా తరలిస్తే చట్టప్రకారం ఆప్రాంత పట్టాదారులపై అక్రమార్కులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ధర్మాపూర్ ప్రాంతం నుంచి రాత్రివేళలో ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ యజమానుల వివరాలను సేకరించారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రాత్రివేళలో పోలీసులు కూడా తమకు సహకరించి ఇసుక తరలించకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.



అన్నారెడ్డిపల్లిలో డంప్‌లను పరిశీలిస్తున్న ఆర్ఐ యాదయ్య

రైతులకు ఇబ్బందులు రావొద్దు



చిన్నరేవల్లిలోని కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ మోహన్ రావు

బాలానగర్: గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు తీసుకొచ్చిన వడ్లను తీసుకోవడానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ మోహన్ రావు అన్నారు. బుధవారం చిన్నరేవల్లి కొనుగోలు కేంద్రాన్ని మండల అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు ఎంతో వ్యయ ప్రయాసలకు ఓర్చి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకువస్తారని.. చిన్నపాటి కారణాలతో పెండింగ్‌లో పెట్టవద్దని అన్నారు. గిట్టుబాటు ధరతో రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. దళారుల మాటలు నమ్మి ప్రైవేటు వ్యక్తులకు అమ్మి మోసపోవద్దని అన్నారు.

జీవవైవిధ్య సంరక్షణ అందరి బాధ్యత



జడ్చర్ల టౌన్: జీవ వైవిధ్య సంరక్షణ అందరి బాధ్యత అని బీఆర్ఆర్ ప్రిన్సిపాల్ డా. అప్పియాచిన్నమ్మ అన్నారు. బుధవారం అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవం పురస్కరించుకుని జీవ వైవిధ్య మండలి, కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. జీవ వైవిధ్య సంరక్షణలో భాగంగా కళాశాలలో ప్రకృతి పరిరక్షణకు కావాల్సిన అన్ని పనులు చేస్తున్నామన్నారు. అందులో భాగంగానే గార్డెన్ అభివృద్ధి, పాముల సంరక్షణ చేపడుతున్నామన్నారు. సమావేశ సమన్వయ కర్త డా. సదాశివయ్య మాట్లాడుతూ జీవ వైవిధ్య దినోత్సవం సందర్భంగా ఈ ఏడాది థీమ్ అయిన ప్రణాళికలో భాగం అవుదాం అనే అంశంలో అందరు భాగం కావాలన్నారు. ప్రకృతి వ్యవసాయం కూడా భాగమేనని, తద్వారా జీవ వైవిధ్య సంరక్షణ జరిగినట్లేనన్నారు. మానవుని అత్యాశ వల్ల జీవవైవిధ్యం నష్టపోతున్నదన్నారు. చాలా వేగంగా జీవులు అంతరించిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో భాగంగా సంస్కార్ ఎడ్యుకేషన్ స్కూల్ నుంచి తెలంగాణ బొటానికల్ గార్డెన్ వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న కొందరు రైతులను సన్మానించారు. జీవవైవిధ్య దినోత్సవంలో రైతులు కృష్ణారెడ్డి, బాద్మి రవిశంకర్, ముచ్చర్ల కృష్ణయ్య, మంగమ్మ, హర్యానాయక్, సంస్కార్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయులు, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

భక్త సిరియాళ వీధి నాటకం



మద్దూరు: మండలంలోని పర్సపూర్‌లో మంగళవారం రాత్రి భక్త సిరియాళ వీధి నాటకం ప్రదర్శించారు. ఈ మేరకు.. గ్రామ మాజీ సర్పంచ్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో అంతరించిపోతున్న వీధి నాటకాలను బతికించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గ్రామీణ కళాకారులు ప్రభుత్వం నుంచి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. రెండురోజుల పాటు ఈ నాటక ప్రదర్శన ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు నర్సప్ప, రాములు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారుడికి సన్మానం

ఊట్కూరు: మండలంలోని నిడుగుర్తిలో క్విట్ఇండియా ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఢిల్లీలో నిర్వహించిన జాతీయస్థాయి పరుగుపందెం పోటీలో బంగారు పతకం సాధించిన యువకుడు గణేష్‌కు బుధవారం బీజేపీ రాష్ట్ర నాయకుడు జలంధర్‌రెడ్డి ఘనంగా సన్మానించారు. గ్రామానికి చెందిన క్రీడా యువకుడు వరంగల్‌లో శిక్షణ పొందుతున్నాడు. కోచ్ ద్వారా ఈ నెల 18నుంచి 21వరకు నిర్వహించిన జాతీయస్థాయి పోటీలలో పాల్గొని పరుగుపందెంలో బంగారు పతకం సాధించాడు.

పనులు త్వరగా పూర్తి చేయాలి



వడ్డేమాన్‌లో పర్యటిస్తున్న అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్

చిన్నచింతకుంట: ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ అధికారులకు సూచించారు. బుధవారం చిన్నచింతకుంట మండలంలోని దమగ్నాపూరం, నెల్లికొండి, వడ్డేమాన్ గ్రామాలలో కొనసాగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. ప్రతి పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించేందుకు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందన్నారు. మండల అధికారులు పాఠశాలల్లో చేపట్టిన పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పనులు బడుల ప్రారంభం నాటికి పూర్తయ్యేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సురేందర్‌రెడ్డి, ఎంఈఓ లక్ష్మణ్‌సింగ్, ఏఈపీఆర్ కురుమూర్తి, మండల మహిళ సమాఖ్య ఏపీఎం విష్ణుచారితో పాటు పలువురు పాల్గొన్నారు.

చిన్నరేవల్లిలో బొడ్రాయి ఉత్సవాలు



బొడ్రాయి వేడుకల్లో పాల్గొన్న ప్రజలు

బాలానగర్: చిన్నరేవల్లిలో బొడ్రాయి ఉత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. వందల సంఖ్యలో ప్రజలు బొడ్రాయి వద్దకు చేరుకుని ప్రత్యేక పూజలు చేశారు. బోనాలు సమర్పించి వారి మొక్కులు తీర్చుకుని గ్రామాన్ని గ్రామంలోని ప్రజలను చల్లగా చూడాలని వేడుకున్నారు.

సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలి

గండేడ్: గ్రామాల్లో తరుచుగా వర్షాలు పడుతున్న కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీఓ దేవన్న పేర్కొన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు, స్పెషల్ ఆఫీసర్లకు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ నెల ఆరంభం అవుతున్న కారణంగా వర్షాలు పడనున్నాయని గ్రామాల్లో ఉండే పంచాయతీ కార్యదర్శులు ఆయా గ్రామాలకు సంబంధించిన స్పెషల్ ఆఫీసర్లు అలర్టుగా ఉండాలన్నారు. పారిశుద్ధ్యం మెరుగ్గా ఉండేలా చూడాలన్నారు. లీకేజీలు లేకుండా తగు చర్యలు చేపట్టాలని ఆయన పేర్కొన్నారు. దీంతో పాటు రెగ్యులర్‌గా చేయాల్సిన పనులు కొనసాగించాలన్నారు. ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్య పెంచాలన్నారు. హరితహారం కార్యక్రమం ప్రారంభం అవ్వనున్న నేపథ్యంలో పంచాయతీ కార్యదర్శులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలాగే గ్రామాల్లో నీటి సమస్య రాకుండా ఎప్పటికపుడు పర్యవేక్షించాలన్నారు. నీరు కలుషితం కాకుండా కూడ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీఈఓ శంకర్‌నాయక్, ఏఇ మద్దిలేటి, ఏపీఓ హరిశ్చంద్రుడు ఆయా గ్రామాల స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

నేడు నారసింహుడి కల్యాణోత్సవం

కోయిల్‌కొండ: మండల కేంద్రంలో గురువారం ఉదయం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామివారి కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించనున్నట్లు అర్చకులు రఘురామాచారి బుధవారం తెలిపారు. కావున మండలంలోని భక్తులు అధిక సంఖ్యలో హాజరై ఉత్సవం తిలకించాలని కోరారు. అదేవిధంగా స్వామివారి రథోత్సవం, పల్లకీసేవలు తదితర కార్యక్రమాలు ఉంటాయన్నారు.

నిందితుడిని వెంటనే అరెస్టు చేయాలి

అడ్డాకుల: మండల కేంద్రానికి చెందిన రాధిక ఆత్మహత్య కేసులో నిందితుడైన ఆమె భర్త రాజేష్‌ను వెంటనే అరెస్టు చేయాలని బీఎస్పీ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం అడ్డాకులలో బాధిత కుటుంబాన్ని బీఎస్పీ నాయకులు గంగాధర్, డేవిడ్‌రాజ్, మాసన్న, బాలరాజు, ప్రసాద్, మనోహర్‌లు పరామర్శించారు. రాధిక తల్లిదండ్రులను ఓదార్చి సంతాపం వ్యక్తం చేశారు. పోలీస్ స్టేషన్‌కు వెళ్లి నిందితుడిని అరెస్టు చేయాలని కోరారు. లేదంటే కుటుంబ సభ్యులతో కలిసి స్టేషన్ ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు.

చక్కగా చదివితేనే ఉజ్వల భవిష్యత్

కోయిల్‌కొండ: విద్యార్థులు చక్కగా చదువుకుంటేనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో శ్రీవీరభద్ర పాఠశాలకు చెందిన పదోవతరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఎమ్మెల్యే అభినందించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వై.విద్యాసాగర్, మండల అధ్యక్షుడు జి.రవీందర్, పాఠశాల చైర్మెన్ సత్యం, కరస్పాండెంట్ రాజేష్, నాయకులు పాల్గొన్నారు.

అర్చకుడి మృతికి సంతాపం



చిన్నచింతకుంట: కురుమూర్తి స్వామి ఆలయ అర్చకులు తిరునగరి వెంకటేశ్వరా చార్యులు బుధవారం తెల్లవారు జామున మృతి చెందారు. కాగా కొంతకాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ క్రమంలోనే బుధవారం తుదిశ్వాస విడిచారని కుటుంబ సభ్యులు తెలిపారు. కాగా పలువురు ఆయన మృతదేహం వద్ద నివాళి అర్పించారు. సంతాపం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

కొమిరెడ్డిపల్లిలో ఇసుక అక్రమ రవాణా



కొమిరెడ్డిపల్లి వాగు వద్ద ఇసుక తవ్వకాలు



వాగులోకి వెళ్లే దారిలో అధికారులు తీయించిన కాల్వను పూడ్చి వేసిన అక్రమార్కులు

అడ్డాకుల: మూసాపేట మండలం కొమిరెడ్డిపల్లి వద్ద పెద్దవాగులో ఇసుక అక్రమ రవాణా మళ్లీ మొదలైంది. మంగళవారం రాత్రి వాగులో చిన్న డీసీఎంల ద్వారా అక్రమంగా ఇసుకను తరలించారు. గతంలో వాగులోకి వాహనాలు వెళ్లే దారులపై అధికారులు తీయించిన కాల్వలను అక్రమార్కులు పూడ్చి వేశారు. వాటిలో మట్టిని వేసి దారులు చేసుకున్నారు. దర్జాగా వాగులోకి వాహనాలను తీసుకెళ్లి ఇసుకను అక్రమంగా తరలించారు. అర్ధరాత్రి మొదలైన ఇసుక రవాణా తెల్లవారుజాము వరకు కొనసాగిందని వాగు పరిసరాల్లోని రైతులు తెలిపారు. సంబంధిత అధికారులకు సమాచారం అందజేసినా పట్టించుకోలేదని వాపోయారు. కొన్నాళ్ల నుంచి పూర్తిగా నిలిచిపోయిన అక్రమ రవాణా మళ్లీ మొదలు కావడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాగులో ఇసుక తవ్వకాలు చేపడితే బోరుబావులు ఎండిపోయి తమకు నష్టం వాటిల్లుతుందని ఆవేదన చెందుతున్నారు. అధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

భాగ్యరెడ్డి వర్మ సేవలు మరువలేనివి



జిల్లాకేంద్రంలో భాగ్యరెడ్డి వర్మకు నివాళులు అర్పిస్తున్న నాయకులు

మిడ్జిల్: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం డాక్టర్ భాగ్యరెడ్డి వర్మ జయంతిని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా భాగ్యరెడ్డి వర్మ సేవలు మరువలేనివని కొనియాడారు. కార్యక్రమంలో డాక్టర్ శివకాంత్, విజయ్‌కుమార్, గీతా, మరియమ్మ, తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ రూరల్: భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలను జాతీయ మాలల ఐక్యవేదిక ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దూమార్ల నిరంజన్, జిల్లా అధ్యక్షుడు బండి రమాకాంత్, నాయకులు కృష్ణయ్య, మనోహర్, నీరటి నర్సిములు, గోపాల్ పాల్గొన్నారు.

నవాబుపేట: మండలకేంద్రంలో నిర్వహించిన భాగ్యరెడ్డి వర్మ జయంతి కార్యక్రమంలో.. మండల వైద్యాధికారి నవీన్‌చంద్ర, సిబ్బంది శరభలింగం, రాఘవేందర్, అవినాష్, రజిత, శ్రీనివాస్, మాదవి, నిర్మల తదితరులు పాల్గొన్నారు.



నవాబుపేటలో..



మిడ్జిల్‌లో..